క్లుప్తంగా

గాంధీ విగ్రహం ఎదుట నిరసన

కడప వైఎస్ఆర్ సర్కిల్: కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నదని కార్మిక రైతు సంఘం జిల్లా నాయకులు దస్తగిరి రెడ్డి, నాగసుబ్బారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నగరంలోని ఐటీఐ సర్కిల్‌లోని గాంధీ విగ్రహం ఎదుట నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్మిక, రైతు సంఘాల నాయకులు జి చంద్రశేఖర్, సుబ్బారెడ్డి, మనోహర్, అన్వేష్ , రామ్మోహన్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

కడప ఎడ్యుకేషన్: కడప మెడికేర్ హాస్పిటల్‌లో శుక్రవారం గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ మహబూబ్ ఆలీ పాల్గొని పలువురికి వైద్య పరీక్షలను నిర్వహించారు. రోగులకు రక్త పరీక్షలతోపాటు గుండెకు సంబంధించి పరీక్షలను నిర్వహించారు. పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

కడప ఎడ్యుకేషన్: వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాదాలను అరికట్టాలని కడప ట్రాఫిక్ ఏఎస్ఐ శివాజీ అన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం రాయల్ రసీద్ అసోసియేషన్ ముద్రించిన ట్రాఫిక్ నిబంధనల కరపత్రాలను ఏఎస్ఐ విడుదల చేసి యువకులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఆర్ సంస్థ అధ్యక్షుడు రాయల్ కరీముల్లా, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

అన్నదానం

కడప ఎడ్యుకేషన్: కడప పాత రిమ్స్‌లో ఉన్న విభిన్న ప్రతిభావంతులైన చిన్నారులకు శుక్రవారం రిపబ్లిక్ డేను పురస్కరించుకుని రిటైర్ హెచ్ఎం కల్లూరు బాల ఎల్లారెడ్డి అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆఫీసర్ క్లబ్ సభ్యులు వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహిమాన్వితుడు బాల యేసు

కడప కల్చరల్ : బాలయేసు మహిమాన్వితుడని కడప అపోస్థలిక పాలనాధికారి బిషప్ రెవరెండ్ డాక్టర్ గాలి బాలి అన్నారు. శుక్రవారం కడప నగరంలోని మాసాపేటలోగల సెయింట్ జాన్స్ చర్చిలో అద్భుత బాలయేసు మహోత్సవం నిర్వహించారు. విచారణ గురువులు గుడిమె దేవసహాయం ఆధ్వర్యంలో ఉత్సవాల ముగింపు సందర్భంగా బిషప్ గాలి బాలి ముఖ్య అతిథిగా హాజరై దివ్య బలిపూజ సమర్పించి దైవ సందేశం అందజేశారు. కథోలిక మేత్రాసన కోశాధికారి రెవరెండ్ ఫాదర్ పెండ్లికట్ల దేవదాస్, కడప, పోరుమామిళ్ల డీన్‌లు ఎండీ ప్రసాద్‌రావు, జాల విజయ్‌భాస్కర్, పాస్టరల్ సెంటర్ డైరెక్టర్ యేసు వరప్రసాద్, బిషప్ కార్యదర్శి ఫాదర్ చైతన్య, ఫాదర్ లూర్దు, జెఎంజే, ఆరోగ్యమాత సిస్టర్లు, విచారణ కమిటీ ప్రముఖులు జయరాజు, చిన్నప్ప, విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

కడపలో అగ్నిమాపకశాఖ డీజీ బస

కడప అర్బన్: రాష్ట్ర అగ్నిమాపక శాఖ డీజీ సునీల్‌కుమార్ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం చిత్తూరు జిల్లాలో పర్యటించారు. రాత్రి కడపలోని పోలీసు అతిథిగృహంకు బస చేసేందుకు విచ్చేశారు. ఆయనకు వైఎస్ఆర్ జిల్లా అగ్నిమాపక శాఖ జిల్లా అధికారి ధర్మారావు, జిల్లా అగ్నిమాపకశాఖ జిల్లా సహాయ అధికారి బసివిరెడ్డి తదితరులు స్వాగతం పలికారు. ఆయన శనివారం విజయవాడకు బయలుదేరి వెళతారు.

ఘనంగా గణతంత్ర వేడుకలు

కడప అర్బన్: కడప నగర శివార్లలోని ప్రభుత్వ సర్వజన వైద్య కళాశాల (రిమ్స్) ఆవరణలో జాతీయ పతాకంను ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. సురేఖ ఆధ్వర్యంలో ఎగురవేసి గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శారద పాల్గొన్నారు.

– ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఆవరణలో సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, డిప్యూటీ సూపరింటెండెంట్, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. సురేశ్వర్ రెడ్డి, ఆర్ఎంఓ డాక్టర్ శ్రీనివాసులు, సీఎస్ఆర్ఎంఓ డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ సునీత, వైద్యులు, నర్సింగ్ సూపరింటెండెంట్ శ్రీకాంత్, హెడ్ నర్సులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. జాతీయపతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందచేశారు.

– ప్రభుత్వ మానసిక వైద్యశాల ఆవరణంలో సూపరింటెండెంట్ వెంకటరాముడు ఆధ్వర్యంలో వైద్యులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

– కడప కేంద్రకారాగారంలో సూపరింటెండెంట్ ఐ.ఎన్.హెచ్ ప్రకాష్ ఆధ్వర్యంలో జాతీయపతాకాన్ని ఎగురవేసి గౌరవవందనం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ సాంబశివరావు, జైలర్లు, డిప్యూటీ జైలర్లు పాల్గొన్నారు.

– కడపలోని జిల్లా కోర్టు ఆవరణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. శ్రీదేవి ఆధ్వర్యంలో జాతీయపతాకాన్ని ఎగురవేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని నిర్వహించిన వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన న్యాయమూర్తులకు, న్యాయశాఖ ఉద్యోగులకు, న్యాయవాదులకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా బహుమతులను అందచేశారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి జి. గీత, నాలుగవ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.దీనబాబు, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్. కవిత, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం. ప్రదీప్‌కుమార్, ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె. నందిని, రెండవ అదనపు సివిల్ జడ్జి కె. భార్గవి, మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి విజయలక్ష్మి, కడప న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జి.వి రాఘవరెడ్డి, న్యాయశాఖ ఉగ్యోగుల సంఘం అధ్యక్షుడు భాస్కర్, కార్యదర్శి నారపరెడ్డి పాల్గొన్నారు.

కడప కోటిరెడ్డిసర్కిల్ : కడప ఆర్డీఓ మధుసూదన్ తన కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో జిల్లా రిజిస్ట్రార్ పీవీఎన్ బాబు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో సబ్ రిజిస్ట్రార్ లక్ష్మిదేవి, కిశోర్, సిద్దిఖ్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

– ఏపీఎస్ ఆర్టీసీలో ఆర్ఎం గోపాల్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ వైఎస్సార్ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీకాంత్‌రెడ్డి, డిప్యూటీ సీపీఎం గజలక్ష్మి, కమర్షియల్ఏటీఎం జనార్దన్, ఈఈ పాల్గొన్నారు.

– కెనరా బ్యాంకు రీజినల్ కార్యాలయంలో ఆర్ఎం మురళీమోహన్, లీడ్ డిస్ట్రిక్ట్ చీఫ్ మేనేజర్ దుర్గాప్రసాద్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో డివిజనల్ మేనేజర్ అయుబ్, శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శివరామిరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. కడప రెవెన్యూ హోంలో ఏపీ ఆర్ఎస్ఏ అధ్యక్షులు జీవన్ చంద్రశేఖర్ జాతీయ జెండాను ఎగురవేశారు. కడప రైల్వేస్టేషన్‌లో స్టేషన్ మేనేజర్ శేఖర్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. కార్య క్రమంలో ఆర్‌పీఎఫ్ సీఐ శ్రీనివాసులు, జీఆర్‌పీఎఫ్ సీఐ నాగార్జున, ఎస్ఐ రారాజు, సిబ్బంది రవికుమార్, ఉమర్‌బాష పాల్గొన్నారు.

ఏఎఫ్‌యూ/వైవీయూ: కడప నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైస్ ఛాన్సలర్ ఆచార్య బి.ఆంజనేయ ప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య ఇ.సి.సురేంద్రనాథ్ రెడ్డిలు విచ్చేసి జాతీయ పతావిష్కరణ చేసి వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రార్ రాజేష్ కుమార్ రెడ్డి, సూపరింటెండెంట్ వై. పవన్ కుమార్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో..

కడప నగరంలోని ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా. వి. సలీంబాషా జెండా ఎగురవేసి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ కేడెట్స్ చేసిన కవాతు ఆకట్టుకుంది.

ఆర్ట్స్ కళాశాలలో..

కడప నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాలలో ప్రిన్సిపాల్ డా. జి. రవీంద్రనాథ్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందన సమర్పణ చేశారు.

కడప కల్చరల్ : కడప ఎల్ఐసీ కార్యాలయంలో ఎల్ఐసీ ఎస్‌డీఎం కె.గిరిధర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశం లాగానే ఎల్ఐసీ కూడా దేశంలో తనదైన ముద్ర సాధిస్తోందన్నారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో..

జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని గ్రంథాలయ కార్యదర్శి అమీరుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సంస్థ చైర్‌పర్సన్ లింగాల ఉషారాణి జాతీయ జెండాను ఎగురవేశారు. స్థానిక కార్పొరేటర్ నాగేంద్రప్రసాద్, జెడ్పీ హైస్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటాక్, లయన్స్ ఆధ్వర్యంలో..

ఇంటాక్, లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య, రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ ఉమ్మడి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ఇంటాక్ జిల్లా కన్వీనర్ లయన్ చిన్నపరెడ్డి, కో కన్వీనర్ సుబ్బారెడ్డి, లయన్స్ జిల్లా అధ్యక్షులు పోతుల వెంకట్రామిరెడ్డి, కార్యదర్శి కొండూరు జనార్దన్‌రాజు, రాయలసీమ టూరిజం సంస్థ ప్రతినిధులు నగరంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. అక్కడ సైనికులు కొండారెడ్డి, రాజేందర్, ఎన్‌సీసీ అధికారులు ఇమ్రాన్, ఖాసిం, సుబ్బారెడ్డిలను సత్కరించారు.

కడప ఎడ్యుకేషన్: కడపలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలతోపాటు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి ఘనంగా వేడుకలను నిర్వహించారు. పాఠశాల విద్య ఆర్‌జేడీ కార్యాలయంలో ఆర్‌జేడీ వెంకట క్రిష్టారెడ్డి, డీఈఓ కార్యాలయంలో డీఈఓ రాఘవరెడ్డి, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ పాలెం నారాయణ, పెన్షనర్ల సంఘం కార్యాలయంలో ఆ సంఘ నాయకులు జెండాను ఎగురవేసి వేడుకలను నిర్వహించారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, కేఎస్ఆర్ఎం, శ్రీనివాస, యస్వీ ఇంజనీరింగ్ కళాశాలలు, బాలవికాస్ హైస్కూల్, సాయిబాబా హైస్కూల్, పవన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, నాగార్జున మోడల్ స్కూల్, శాంతినికేతన్ స్కూల్, నాగార్జున స్కూల్, గురుకుల విద్యాపీఠ్ స్కూల్లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.

కడప వైఎస్ఆర్ సర్కిల్: పోస్టల్ ప్రధాన కార్యాలయంలో సూపరింటెండెంట్ రాజేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. చి గణతంత్ర సందేశాన్ని అందించారు. అనంతరం పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు.

ఉప రవాణాశాఖ కమిషనర్ కార్యాలయంలో...

ఊటుకూరు జిల్లా ఉప రవాణాశాఖ కమిషనర్ కార్యాలయంలో డీటీసీ ఈ. మీరా ప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

కడప ఎస్ఈబీ కార్యాలయంలో.....

నగరంలోని కడప స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో కార్యాలయంలో సీఐ లక్ష్మణ్‌దాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈబీ సిబ్బంది పాల్గొన్నారు.

– తూనికల కొలతల శాఖ కార్యాలయంలో అసిస్టెంట్ జిల్లా కంట్రోలర్ రవీంద్రనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

– కాంగ్రెస్ కార్యాలయంలో , సీపీఐ కార్యాలయంలో, సీపీఎం కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

– ఆప్‌కీ ఆవాజ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి మగ్బూల్ బాష పేదలకు అన్నం ప్యాకెట్లను పంపిణీ చేశారు.

కడప కార్పొరేషన్: కడప మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ జీఎస్ఎస్ ప్రవీణ్‌చంద్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రమణారెడ్డి, ఎస్ఈ రత్నాల రాజు, ఈఈ నారాయణస్వామి పాల్గొన్నారు.

బ్రౌన్ గ్రంథాలయంలో...

కడప కల్చరల్ : బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా యోగి వేమన విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య చింతా సుధాకర్ జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. కార్యక్రమంలో వైవీయూ కుల సచివులు ఆచార్య వైపీ వెంకటసుబ్బయ్య, బ్రౌన్ కేంద్రం సంచాలకులు ఆచార్య టి.రాంప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

– కడప ముస్లిం ఆర్గనైజ్ ఆవరణలోని కేఎస్ మోడల్ హైస్కూలులో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. మాజీ మంత్రి అహ్మదుల్లా అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు.

– అస్తానె బుఖారియా పీఠంలో సంస్థ అధ్యక్షులు సయ్యద్‌షా మగ్దూం బుఖారి సాహెబ్, పీఠాధిపతి సయ్యద్‌షా అక్బర్ బుఖారి సాహెబ్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు. ముఫ్తీ ఆఫ్తాబ్ ఆలం సాహెబ్, నిజాముద్దీన్ బుఖా రి, సలీం బుఖారి, స్థానిక ప్రముఖులు అఫ్జల్‌ఖాన్, నజీర్ అహ్మద్, కార్పొరేటర్ అజంతుల్లా పాల్గొన్నారు.



కడప అర్బన్: కడపలోని జిల్లా కోర్టు ఆవరణంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. శ్రీదేవి, న్యాయమూర్తులు



కడప కార్పొరేషన్: కార్పొరేషన్ కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న కమిషనర్ ప్రవీణ్‌చంద్



కడప కోటిరెడ్డిసర్కిల్ : గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఆర్డీఓ మధుసూదన్, సిబ్బంది



కడప కోటిరెడ్డిసర్కిల్ : రిజిస్ట్రార్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



కడప కోటిరెడ్డిసర్కిల్ : రైల్వేస్టేషన్‌లో జెండాకు వందనం చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది



కడప ఎడ్యుకేషన్: డీఈఓ కార్యాలయం వద్ద మాట్లాడుతున్న డీఈఓ రాఘవరెడ్డి



కడప ఎడ్యుకేషన్: ఆర్‌జేడీ కార్యాలయంలో మాట్లాడుతున్న ఆర్‌జేడీ వెంకట కృష్ణారెడ్డి



కడప ఎడ్యుకేషన్ ఊటుకూరు పశుసంవర్ధశాఖ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయంలో..



వైవీయూ: మాట్లాడుతున్న వీసీ ఆచార్య చింతా సుధాకర్



వైవీయూ: డా. వైఎస్ఆర్ ఏఎఫ్‌యూలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



వైవీయూ: ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో..



కడప అర్బన్: రిమ్స్‌లో జెండాకు వందనం చేస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. సురేఖ



కడప అర్బన్: కడప కేంద్ర కారాగారం ఆవరణంలో జెండాకు వందనం చేస్తున్న అధికారులు



కడప వైఎస్ఆర్ సర్కిల్: బహుమతులను ప్రదానం చేస్తున్న పోస్టల్ సూపరింటెండెంట్ రాజేష్



కడప వైఎస్ఆర్ సర్కిల్: గణతంత్ర సందేశాన్ని ఇస్తున్న డీటీసీ మీరా ప్రసాద్



కడప కల్చరల్: సైనికుడిని సత్కరిస్తున్న ఇంటాక్, లయన్స్ సంస్థల ప్రతినిధులు



కడప కల్చరల్: గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఎల్ఐసీ అధికారులు, సిబ్బంది



కడప కల్చరల్: బ్రౌన్ గ్రంథాలయంలో మాట్లాడుతున్న వీసీ చింతా సుధాకర్

దేశ ప్రగతి స్ఫూర్తితో పురోగమిద్దాం

వైవీయూ: దేశం సాధించిన విజయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ పురోగతికి మన ఆలోచనలు, ఆవిష్కరణలు దోహదమయ్యేలా విద్యార్థులు, పరిశోధకులు కృషి చేయాలని వైవీయూ వైస్ చాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్ ఆకాంక్షించారు. వైవీయూలోని వేమన ప్లేఫీల్డ్స్ పెరేడ్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందన సమర్పణ చేశారు. అనంతరం నిర్వహించిన వేడుకల్లో వీసీ ప్రసంగించారు. ప్రగతిని , విజయాలను వివరిస్తూ భవిష్యత్తులో మరింత స్ఫూర్తితో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. రిజిస్ట్రార్ ఆచార్య వై.పి.వెంకట సుబ్బయ్య, ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.రఘునాథరెడ్డి, వ్యాయామవిద్య సంచాలకులు డాక్టర్ కె.రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ప్రతిభకు పురస్కారం



ఉత్తమ సేవా పథకాలు పొందిన పోలీసులు

గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం జిల్లాలో అత్యంత ఘనంగా నిర్వహించారు. కడప నగరంలోని పోలీస్ పరెడ్ మైదానంలో ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టారు. వివిధ పాఠశాలల విద్యార్థులు తమ కళా ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన ఉద్యోగులు, అధికారులు, సిబ్బందికి కలెక్టర్ విజయరామరాజు ప్రశంసాపత్రాలు అందజేశారు. - సాక్షి నెట్‌వర్క్



నారాయణ, ఎంఈఓ,కడప | విజయలక్ష్మి, పీడీ, చెమ్ముమియాపేట



యుగంధర్, ప్రొఫెసర్, రిమ్స్ | బాలసుబ్రమణ్యం, ప్రొఫెసర్, రిమ్స్ | సురేష్, రిమ్స్, కడప | జయలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్, రిమ్స్ | లక్ష్మిసుశీల, హెచ్ఓడీ, రిమ్స్,



మాబుచాన్, పీహెచ్ఎన్, రిమ్స్ | సుభద్ర, హౌస్ కీపర్, నర్సింగ్ కళాశాల | శారద, వైస్ ప్రిన్సిపాల్, ప్రభుత్వ వైద్యకళాశాల | వెంకట రాముడు, సూపరింటెండెంట్ | రామ్ ప్రసాద్ డేటా ఎంట్రీ ఆపరేటర్



ప్రతాప్, ఏఆర్ కానిస్టేబుల్, కడప | సుబ్బయ్య, ఏఆర్ హెచ్‌సీ | శరత్, జేసీ సీసీ | భాష, జేసీ డ్రైవర్ | శివరామిరెడ్డి, తహసీల్దార్, కడప | రాజు, సీఐ, కడప



వెంకట కుమార్, సీఐ, దిశ | నరసింహారెడ్డి, చిన్నచౌకు సీఐ | హాసం, సీఐ, డీసీఆర్‌బీ | రాజా ప్రభాకర్, సీఐ, డీటీఆర్‌బీ | వినయ్‌కుమార్ రెడ్డి, సీఐ, డీటీసీ | వీరేష్, ఆర్ఐ, కడప



సోమశేఖర్‌రెడ్డి, ఆర్ఐ, కడప | జీవన్‌రెడ్డి, ఎస్ఐ, కడప | ప్రభుదాస్, హెచ్‌సీ, కడప | భాస్కర్, ఏఎస్ఐ, కడప | యేబు, హెచ్‌సీ, కడప | ఆనంద్, హెచ్‌సీ, కమాండ్ కంట్రోల్



సురేశ్వర్‌రెడ్డి, రిమ్స్ సూపరింటెండెంట్ | జైనుల్లా, జూనియర్ అసిస్టెంట్ | శ్రీనివాసులు, ఏఎస్ఐ, కడప | ఉదయరాణి, హోంగార్డు, కడప | శ్రీనివాసులు, హెచ్‌సీ, కడప | సుధాకర్‌రెడ్డి, హెచ్‌సీ, స్పెషల్ బ్రాంచ్, కడప



డాక్టర్ నాగశృతి, దంత వైద్య కళాశాల | డాక్టర్ శ్రీధర్, రిమ్స్,కడప | మున్నా, పీసీ, కడప | జనార్దన్‌రెడ్డి, ఎస్‌బీ పీసీ, కడప | బాలరాజు, హెచ్‌సీ, కడప | శ్రీనివాసులు, పీసీ, కడప

ప్రజల దీవెనలే వైఎస్సార్‌సీపీకి బలం



ప్రజలతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం అంజద్‌బాషా

కడప కార్పొరేషన్: రాష్ట్ర ప్రజల దీవెనలే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలమని ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజద్‌బాషా అన్నారు. శుక్రవారం స్థానిక 40వ డివిజన్ మరియాపురంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా ఆయన ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు కలిగిన లబ్ధిని తెలుసుకున్నారు. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సంతకంతో కూడిన బుక్‌లెట్‌ను వారికి అందజేసి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్, హరూన్ గ్రూప్ ఎండీ అహమ్మద్‌బాషా, 40వ డివిజన్ కార్పొరేటర్ ఆర్. బాలస్వామిరెడ్డి, పార్టీ నాయకులు జయచంద్రారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, సుబ్బారెడ్డి, షఫీ, పస్తం అంజి, మునిశేఖర్‌రెడ్డి, లక్ష్మినారాయణ, మియ్యా, కో ఆప్షన్ సభ్యురాలు బండి మరియలు, నారాయణమ్మ, హేమవతి, తులశమ్మ పాల్గొన్నారు.